వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 27 ఫిబ్రవరి, 2024



## శ్రీరామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 26): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నగర్, రిడ్జి టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిడ్జ్ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం

### నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణ

### కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టుల ప్రదానం

ఎల్బీనగర్, వాయిస్ టుడే: మానసిక ప్రశాంతతకు, శరీర ధారోడ్యానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని నారాయణగూడ పోలీసు ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణ అన్నారు. యొద్ద గోజురియో స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ లోని నాగార్జున స్కూల్ లో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణగూడ పోలీసు ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణ హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ చిన్ననాటి నుండే చదువుతో పాటు స్పోర్ట్స్ రంగంలో ప్రతిభ కనపర్చాలని సూచించారు. కరాటే శిక్షణ పొందిన వారికి స్పోర్ట్స్ కోటలో ప్రభుత్వ ఉద్యోగాలను కూడా సాధించవచ్చునని, తాను స్పోర్ట్స్ కోటలో ఉద్యోగం సాధించానని తెలిపారు. కరాటే శిక్షణ ఆత్మరక్షణతో పాటు మానసిక, శరీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. కరాటేలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణ బెల్టులను ప్రదానం చేశారు. అంతకుముందు ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణను నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షుడు రాధేశ్యాం తివారి, ప్రధాన కార్యదర్శి రఘుకుమార్, చైర్మన్ రాజేశ్వర్, గ్రాండ్ మాస్టర్ విఠల్, మాస్టర్లు పి.రాము, బి.రాము, సతీష్, నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ వెంకట్, అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 26) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి దుందిగల్ లో సోమవారం నాడు శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ బలిజమేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ (జాతర) మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, కౌన్సిలర్ జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్ (ఆలయ కమిటీ సభ్యులు) సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, నాయకులు పిట్ల క్రిష్ణ, వీర స్వామి, సంతోష్ గౌడ్, శ్రీశైలం, మల్లేష్, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 26) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్లోని మెట్కాన్గూడ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జరిగిన జాతర మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. స్వామివారి ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కోనో కార్పస్ వృక్షాలు తొలగించాలని హైదరాబాద్ కలెక్టర్ కు వినతిపత్రం

### ఈ వృక్షాల గాలి పీల్చడం వలన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి

### భారతీయ విద్యార్థి పరిషత్ ఎస్ఎఫ్డి



సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): కొనో కార్పస్ వృక్షాలపై ప్రభుత్వం పరిశోధన చేయించాలని మరియు హైదరాబాద్ మహానగరంలో ఉన్నటువంటి వృక్షాలను తొలగించాలనీ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యానగర్ విభాగ్ ఎస్ ఎఫ్ డి అధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టరేట్లో కలెక్టర్ దురిషెట్టి అనుదీప్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్డి విద్యానగర్ విభాగ్ కన్వీనర్ విష్ణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపల్ ప్రాంతాల్లో మరియు ఉద్యానవనాలు, పలుచోట్ల రోడ్ల మధ్యలో మరియు గ్రామాల లో కూడా ఈ కొనో కార్పస్ వృక్షాలను నాటించడం జరిగిందనీ, ఈ కొనో కార్పస్ వృక్షాల వలన చాలా రకాల ఆరోగ్య సమస్యలు ఊపిరితిత్తుల వ్యాధులు, ఆస్తమా, బ్లడ్ క్యాన్సర్, మాతృత్వం కోల్పోయేటువంటి అవకాశం ఉందనీ ఈ కొనో కార్పస్ వృక్షాల గాలి పీల్చడం వలన అని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హరితహారం పేరుతో మొక్కలు నాటడం కోసం నర్సరీలో విపరీతంగా ఈ వృక్షాలను పెంచి వాటిని నాటడం జరిగిందనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆ మొక్కలను పెంచవద్దు నాటవద్ద ని చెప్పిందనీ కానీ నాటిన వృక్షాలు పెద్దవై వాటి గింజలు వందలాది వృక్షాలకు బీజాలవుతున్నాయి కానీ ఆ వృక్షాలను తొలగించడంలో ప్రభుత్వం చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయనీ అన్నారు. ఈ కొనో కార్పస్ వృక్షాలను ఏ జంతువులు తినవు మరియు వాటిపై పక్షులు కూడా వాళని స్థితిలో ఈ వృక్షాలు ఉన్నాయి అంటే వీటి వలన ఈ ప్రకృతికి మరియు సొసైటీలోని ప్రజలకు ఎంత ప్రమాదం ఉంటుందో గమనించగలరని మీ ద్వారా ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో విద్యానగర్ జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ సాయి తేజ , గోల్కొండ జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ శివరాజ్ లు పాల్గొన్నారు.




## జోగి కులస్తులను ఆదుకోవాలి కులవృత్తిని కాపాడండి

### టీఎస్ జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): వనమూలికలతో ప్రజలకు సేవ చేస్తున్న జోగి కులస్తులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి డిమాండ్ చేశారు. జోగి కుల వృత్తి అయిన వనమూలికలను కాపాడాలని కోరారు. ఈ మేరకు కోటి లోని బీసీ సాధికారత భవన్లో జోగి కుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బాగయ్య,ఎమ్మెస్ నరహరి హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. నేటి సమాజంలో అడవులు చెలకలు అంతరించిపోతున్నాయని ఈ తరుణంలో వనమూలికలు సేకరణ ఇబ్బందై జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వీకుల నుండి వస్తున్న వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వం కూడా వృత్తి తో పాటు ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగి కుల సంఘం ప్రధాన కార్యదర్శి జోగి వెంకటేష్, ట్రెజరర్ ఎం శ్రీహరి తో పాటు సంఘం కమిటీ మెంబర్స్ జోగి కులస్తులు భారీగా పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డికి శుభకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు



సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు, ఐజేయూ అధ్యక్షుడు కె. శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. శ్రీనివాస్‌రెడ్డి ఈ పదవిలో రెండేళ్లు ఉంటారు. అయిదు దశాబ్దాలకుపైగా జర్నలిజంలో ఉన్న శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రెస్ అకాడమీ వ్యవస్థాపక చైర్మన్‌గా 1996 ఫిబ్రవరి 22 నుంచి 1998 ఫిబ్రవరి 21 వరకు పని చేశారు. నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం పల్లెపహాడ్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి విశాలాంధ్ర పత్రికలో రిపోర్టర్‌గా జర్నలిజం వృత్తిలో ప్రవేశించారు. ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు.

## రవీందర్ యాదవ్ ఓయూ వీసీ కాదు తెరాస కార్యకర్త

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజు ఓయూ ఆర్ట్స్ కాలేజీ లో సోషలజి డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న నేషనల్ సెమినార్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతున్న సందర్భంలో ఓయూ వీసీ స్టేజి మీద ఉండగా ఒక్కసారే కొంతమంది విద్యార్థులు లేచి ఓయూ వీసీ ఒక వీ సి లాగా కాకుండా కెసిఆర్ లాగే నియంత, విద్యార్థులకు వ్యతిరేకంగా, కెసిఆర్ కోవర్టుగా పనిచేశారనీ వెంటనే తొలగించి బీసీ రవీందర్ యాదవ్ ని తొలగించి నూతన వీసీ నీ నియమిచాలని విద్యార్థులు మంత్రి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బట్టు శ్రీహరి, భీంరావు నాయక్, ప్రశాంత, లకపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలి

### గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్



సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన సెమినార్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శరత్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం యూనివర్సిటీ రిక్రూట్మెంట్ బోర్డు పేరిట కాలయాపన చేసి ఎక్కడ పోస్టులు భర్తీ చేయలేదన్నారు ప్రజా ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను పాత విధానంలోనే భర్తీ చేయాలని, ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, కచ్చితంగా విశ్వవిద్యాలయాలలో త్వరలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, ఓయూ నాయకులు సతీష్ నాయక్, మహేష్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి నేడు చేవెళ్ల పర్యటన

### అధికారులంతా సమన్వయంతో పని చేయాలి

### హెలిప్యాడ్, స్టేజ్, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి26(వాయిస్ టుడే) చేవెళ్ళ పట్టణంలో నేడు (మంగళవారం) జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో జిల్లా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. ముఖ్యమంత్రి చేవెళ్ళ పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టర్ శశాంక ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ముఖ్య మంత్రి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు హెలికాప్టర్ లో చేవెళ్ళ పట్టణానికి చేరుకుని హెలిప్యాడ్ నుంచి నేరుగా ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చేరుకుని, ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ ప్రారంభించే కార్యక్రమాలను పూర్తి చేసుకుని తిరిగి వెళ్ళే దాకా ఎవరెవరికి అప్పగించిన బాధ్యతలను వాళ్ళు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. అవసరమైతే సోమవారం రాత్రి వరకు స్టాల్స్ ను ఏర్పాటు చేసుకోవాలని డి ఆర్ డి ఏ అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కలెక్టర్ శశాంక హెలిప్యాడ్, స్టేజ్ ఏర్పాటు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.



## మంత్రి పొంగులేటిని కలిసి సత్కరించిన ఓయూ కాంగ్రెస్ నాయకుడు వలిగొండ నర్సింహ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొన్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సోమవారం ఓయూ కాంగ్రెస్ నాయకుడు, పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ ఓయూ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, యూనివర్సిటీలో నెలకొన్న సమస్యను వివరించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ.. ఓయూ సమస్యలతో పాటు, నిరుద్యోగ సమస్యలు గురించి సానుకూలంగా స్పందించారాన్నారు. విద్యార్థి నిరుద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారన్నారు.